



## నాగరికత అంటే . . . ?

నాగరికత అంటే ఇది కాదురా అర్థం. విద్య నేర్చి సంఘాన్ని సాంఘికంగా సంస్కరిస్తూ, బాధ్యతను నిర్వర్తిస్తూ కాలానికి అనుగుణంగా పురోగమించడమే "నాగరికత" అని ఎన్నో సార్లు మా శంకరానికి చెప్పేను.

ఎక్కడెక్కడో తిరిగిన చెప్పులకాళ్ల తోటే ఇల్లంతా తిరుగుతాడు శంకరం. పైగా వంటచేసే ఇంటిలోనికి కూడా చెప్పులతోటే జొరబడుతాడు. "ఇదేం విపరీతం రా" అని ఎవరైనా కోపం చేస్తే — "నాగరికత" అని సమాధానమిస్తాడు. ఇది ఇరవయ్యో శతాబ్దం. ఈ నాగరికతాయుగంలో ఇటువంటి పనులు పరవాలేదు ... అంటూ తన చర్యలను నాగరికతపేరుతో సమర్థించుకుంటాడు.

ఎక్కడెక్కడ తిరిగి వచ్చిన గుడ్డలతో కాళ్ళు కడుక్కోకుండా అన్నానికి తయారవుతాడు. శుభ్రంగా కాళ్ళూ చేతులు కడుక్కొని మంచి గుడ్డకట్టుకొని భోజనంచేయరా అంటే "నాగరికతా యుగంలో కూడా మళ్ళూ; దళ్ళూను ...మీదంతా చాదస్తం" అని విసుక్కుంటాడు ... నాగరికతకు ... మడికీ...శుభ్రతకూ...ఏమైనా సంబంధం వుందా?

అయితే అర్థంలేని అపసవ్యపు పనులన్నిటిని నాగరికతపేరుతో 'చేయాల్సిందేనా...? నాగరికత అంటే ఇదేనా...?

నంద్యాల కొండమాచార్యులు.

## అమాయకుడు

పూర్వం అరేబియాదేశంలో ఓ అమాయకుడుండేవాడు. అతనికి ఈ ప్రపంచంతోనూ, యీ ప్రపంచంలో నివసించే జీవకోటితోనూ ఏమాత్రంపనే లేదు. తానెప్పుడూ ఆలోచనతోనే కాలాన్ని వ్యర్థపరచేవాడు. అతనికి ఉన్నటువంటి సందేహమల్లా ఒకటే.

లకలాది నక్షత్రాలు తేజోవంతంగా ఎలా మెరుస్తూంటాయి. అవి భూమికి ఎంతదూరంలో ఉన్నాయో, అవి ఎలా నిరాధారంగా ఆకాశంలో నిలుచున్నాయో, వాటికి అరాత్రి ఎలా కాంతి వచ్చిందో అన్నసందేహాలతో మ్రగ్గుతూ యుండేవాడు.

పగలంతా ఆలోచనా, రాత్రులంతా తనదృష్టి అనింగిలో మెరసే నక్షత్రాలపైనే ఉండేది.

అది అమావాస్య అర్థరాత్రి. అలా పోతున్నాడు అమాయకుడు. నక్షత్రాలు దేదీప్యమానంగా వెలుగుతున్నాయి. వాటినిచూస్తూ పోతూ పోతూ ఓ పాడు అగాధమైన నూతిలో పడ్డాడు. అదృష్టవశాత్తు నీరు లేదు. మెత్తటిగడ్డి శరణ్యమైంది. అమాయకుడు తన్ను రక్షించమని గోలున కేకలు పెడుతున్నాడు.

ఓ అపరిచితుడు పెద్దత్రాడు తెచ్చి నూతిలోపలికి పదలుతూ "ఓ తెలివిలేనివాడా! నీ పాదాల క్రింద ఉన్న భూమిసంగతీ, ఆ భూమిపై మసలేటటువంటి జీవరాసుల విషయం యోచిస్తూ ముణ్ణంగా తెలుసుకో. నీసహాయము వాటిక ఉంది. వాటిసహాయం కూడా ఇటువంటి సమయంలోనే కాకుండా ఎల్లప్పుడూ నీకు ఉంది. అంతేగాని అందని ఆకాశం, ఆకాశాన్ని అంటిపెట్టుకున్న నక్షత్రాలకొరకూ అర్రులు చాచకు" అంటూ బుద్ధి చెప్పి హఠాత్తుగా మాయమయ్యాడు.

అమాయకుని కండ్లు చీకట్లు క్రమ్మాయి. తిరిగి కండ్లు తెరచేసరికి తానో దివ్యమైన దేవాలయంలో ఉన్నట్లు గ్రహించాడు. భగవంతుడే తనకు జ్ఞానోదయాన్ని ప్రసాదించాడని నిర్ధారణ చేసుకుని దేవుని ప్రార్థిస్తూ తనత్రోవను పోయాడు.

బొంతుల అప్పారావు.

* * *

## "టిప్ ఫర్ టాట్"

నాకు భోజనానంతరము తమలపాకు వేసుకోవడం అలవాటు. ఆనాడు "న్యూ ఇయర్సు డే" కడుపు నిండా మాంసాలతోను, పిండి వంటలతోను, కోటా కొట్టాను. కిల్లీదుఖాణానికి ప్రయాణము సాగించాను. "ఓయి, ఓ కిల్లీ కట్టవోయ్" అన్నా నా షాపుకీపరుతో! బాబూ! మితా? ఖారా? మితా! అన్నాను. అయన కిల్లీ కట్టున్నాడు. అంతలో ఆ దుఖాణము ముందరే వ్రేలాడుతున్న అరటిపండ్ల గెలపై చేయేసి చూస్తున్నా:— బాబూ దానిపై చేయి తీయండి; తీయకపోతే పళ్ళురాల్తాయి. అన్నాడా షాప్ కీపరు. నిర్ఘాంతపోయాను. సరే అన్నాను. అట్టే ఆలోచించాను. సరిఅయిన జబాబివ్వడానికి ఒక్క ఆలోచన తట్టింది. యిలా జబాబిచ్చాను. ఓయి, కిల్లీలో సున్నం మాత్రం అధికం రాయవద్దు. సున్నం అధికమైతే, దవడ వాచిపోతుంది. అనగానే తల దించుకొన్నాడు. దానితో జన్మ జన్మాంతాలవరకు, మాటలలో జాగ్రత్త వహించాలని ఒట్టువేసుకున్నాడు. సరిపోయిందా?

రాధామోహన్ పట్నాయుక్.